పిప్పళ్ళ బస్తాలా దొర్లుకుంటూ వచ్చి ఆగింది ఏడో నంబరు బస్సు. కుదుపుతే గింజలు రాలినట్లు కొందరు రోడ్డు మీదికి రాలారు.



# తలవంచుకో బ్రదర్

భైరవయ్య

రాలినవాళ్ళకన్నా లోపల సర్దింపబడ్డ వాళ్ళే ఎక్కువ. అందులో నేను కూడా ఒకణ్ణి. నా పరిశ్రమతో అవసరం లేకుండా అంచెలంచెలుగా మెట్లు దాటుకుంటూ బస్సు మధ్యకి చేరాను. ఆపైన అక్కడే స్థిరపడటానికి పరిశ్రమించడం ప్రారంభించాను. ఎందుకంటే ముందంతా తట్టలు, కొప్పులు పెట్టుకున్న అప్పాయమ్మలూ, ఆఫీసులకి వెళ్ళే స్త్రీ జనాభా వున్నారు. మామూలుగానే ఒంటికి ఒళ్ళు రాసుకుంటే మహాచిరాకు నాకు. ప్రయాణించేది పబ్లిక్ బస్సు గనక తప్పని పరిస్థితి. నేనెలా చిరాకుపడతానో అవతల వాళ్ళు కూడా అలాగే చిరాకుపడతారనే సామాన్యమైన పరిజ్ఞానం కలిగిన వాణ్ణవడం వల్లా, అదీగాక, పశువుగా పరిగణించబడటం ఇష్టం లేకపోవటం వల్లా సాధ్యమైనంత వరకూ మగజనం వైపే వుండటానికి ప్రయత్నించడం నా కలవాటు.

ఆ రోజు కూడా నా స్థానాన్ని త్రికరణ శుద్ధిగా కాపాడుకోటానికి ప్రయత్నిస్తున్నాను.

గాలికి కూడా ఊపిరాడకుండా వున్న ఆ వాతావరణంలో ఒక కుర్రాడు - కాలేజీ యువకుడిలా ఒకే ఒక్క పుస్తకం చేత ధరించినవాడు, మెట్లు మెట్లుగా మెడను కప్పుతూ మలచబడ్డ కురుసంపదకలవాడు, కాళ్ళూ, పాదాలు కనిపించకుండా ఓడ పొగ గొట్టాల్లావున్న పంట్లాం ధరించినవాడు, పాతికేళ్ళలోపు వయసువాడు ఆటోరిక్షాలా మా మధ్యనుంచి సందుచేసుకుంటూ అతి సునాయాసంగా ముందుకు సాగి, ముందు వేపు గుమ్మందగ్గర సిమెంటు చేసినట్టు వుండిపోయాడు. అప్పాయమ్మల వాగ్ధాటినీ, వాగ్ధాటి ప్రదర్శించలేని వనితామణుల విసుగుల్నీ స్థితప్రజ్ఞుడిలా స్వీకరిస్తూ అక్కడే వుండిపోయాడు.

ముందూ, వెనకా, పక్కలా ఏమీ కనిపించడంలేదు. అటువంటప్పుడు బస్సాగినప్పుడల్లా స్టేజీల్ని లెక్కపెట్టుకుంటూ, ఎంత తొందరలో విముక్తి లభిస్తుందో ఊహించుకుంటూ వుండటం నాకలవాటు. లేకపోతే 'పిచ్చెక్కడం ఖాయం' అని నా నమ్మకం.

ఉన్నట్టుండి గాలి కదలడం ప్రారంభించింది. 'అబ్బ జగదాంబ' అనుకున్నాను. మూడోవంతు జనం బస్సు దిగారు.

స్థితప్రజ్ఞుడు మటుకు ముందు గుమ్మం దగ్గరే పాతేయబడివున్నాడు. ముఖంమీద చిరునవ్వు మాయలేదు. అంతకుమించిన ఆనందంకొంచెం వికృతంగా కనిపిస్తోంది. ఎవరైనా జరగమన్నప్పుడు ఓ సెంటీమీటరటో, ఇటో జరుగుతున్నాడు.

పూర్ణా మార్కెట్టుదగ్గర తట్టలూ, కావ్వలూ, అప్పాయమ్మలూ దిగాయి.

"ఆడోళ్లమద్దే సత్తారేటో ఎదవ జనాలు" అని తిట్టుకుంటున్న తట్ట అప్పాయమ్మల్ని-

"గుమ్మంకాడే నిలుసుంటే ఎలా బాబో. అసింటా జరుగూ" అన్న కావ్వలప్పాయమ్మల్నీ సమ దృక్పథంతోనే చూసి, తనుమటుకు జరిగినట్టభినయించాడా విక్రమార్కుడు.

పూర్ణా మార్కెట్టు దగ్గర బస్సు సగం ఖాళీ అయింది. నాలాటి వాళ్ళం కాస్త కాళ్ళూ, చేతులూ కదుల్చుకుని సీటెక్కడైనా దొరకొచ్చేమో అని చుట్టూ చూసుకోవడం ప్రారంభించాము.

బస్సులో జనం, వాళ్ళ ముఖాలూ, అవతారాలూ వివరంగా కనిపిస్తున్నాయి.

నిలబడివున్న వాళ్ళలో- పది పన్నెండు మందిమి మగవాళ్ళం, అయిదారుగురు ఆడవాళ్ళూ, గుమ్మం దగ్గర విక్రమార్కుడు.

బస్సు కాలేజి డౌను దగ్గర ఆగింది, మగవాళ్ళలో నలుగురు దిగిపోయారు.

మెట్ల జుత్తు, పొగగొట్టాం మటుకు ముందు గుమ్మం వదల్లేదు. పైపెచ్చు కాస్త విశాలంగా నుంచుని, ఇటూ అటూ కదుల్తున్నాడు.

ముందు గుమ్మంనుంచి ముగ్గురెక్కారు. ఏదో ఆఫీసులో పనిచేస్తున్నట్టున్నారు. అందులో ఒకావిడది మధ్య వయసు. ముప్ఫై అయిదేళ్ళుంటాయేమో. చూడటానిక్కూడా బావుంది. చోటు వెతుక్కోడంలో గుమ్మానికి దగ్గరగానే నిలబడాల్సిన అవసరం కలిగింది.

ఆ మెట్ల జుత్తుకళ్ళు వెలిగాయి.

ఆ వెలుగు చూస్తుంటే నాకేమిటో వొంటిమీద గొంగళి పురుగులు పాకుతున్నట్టుగా వుంది.

బ్రేకు వేసినప్పుడో, కుదుపులో తగిలినట్టు ఆ మెట్ల జుత్తు జులపాలు ఆవిడ్ని తగులుతున్నాడు. ఆవిడ ఇబ్బందిగా ముఖం పెట్టి ఆ కుర్రాడికేసి చూడటమూ, ఆ కుర్రాడు పరమ అమాయకుడిలా ముఖం తిప్పుకోవడమూ రెండు మూడు సార్లు జరిగింది.

ఆ కుర్రాడి ప్రవర్తన చూస్తోంటే ఏమిటో కడుపులో దేవుతున్నట్టుగా వుంది నాకు. ఫ్రాయిడ్, గ్రీయడ్ థియరీలు పక్కకునెట్టి, నా చేతుల దురద తీర్చుకుంటే బావుండుననిపించింది.

ఆవిడ ముందుకు జరిగినకొద్దీ జులపాలుకూడా జరుగుతున్నాడు.

ముందున్నవాళ్ళంతా ఆఫీసుల్లో పనిచేసే వాళ్ళు, సంసారాలు చేసుకుంటున్న మధ్య తరగతి స్త్రీలూను. అప్పాయమ్మల్లో ఒక్క


# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్స చేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CAS/C-44/22 TL




డైరెక్టు నవల వెలువడింది




రు. 12-00 M. O. చేయండి. పోస్టు ఖర్చుకు V. P. P. పెడతాము.

అరుణా పబ్లిషింగ్‌హౌస్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

జౌలిక్ లోషన్

గజ్జి తామరకు పేటెంటు మందు అన్ని షాపులలోను దొరుకును

ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

రైనా వుంటే బాగుండేదే అనిపించింది నాకు.

'మర్చెంట్ నేవీ క్లబ్' అన్నాడు కండక్టరు. పలుగురు ఆడవాళ్ళు దిగిపోయారు. ఆవిడ కొంచెం గాలి పీల్చుకుని ముందుకు జరిగింది. పట్టు వదిలిన విక్రమార్కుడిలా ఆ యువకం కూడా కదిలింది.

ఆవిడ ముఖంలో భావాలేవీ కనిపించటం లేదు.

నాకు మటుకు ఏమిటో కంపరంగా వుంది. నేను కూడా మగజాతికి చెందాల్సొచ్చిందే అని లోపల ముల్లులా కలుక్కుమంది.

బస్సు బ్రిడ్జి దాటి డి. జి. ఎన్. పి. దగ్గర కొస్తోంది.

బస్సుకి సడెన్ బ్రేకు పడింది. కూచున్నవాళ్ళ దగ్గర్నుంచి అందరం తూలాం.

ఆ పొగగొట్టాం పంట్లాముడు కూడా ఆవిడ మీదికే తూలి, కొన్నిక్షణాలు ఎక్కువగా- చూస్తున్నవాళ్ళకి ఎబ్బెట్టుగా వుండిపోయాడు.

నాకు కాస్త బి. పి. ఎక్కువ.

ముందుకెళ్ళి ఆ గొట్టాం కాలరు పట్టుకుని ఎడాపెడా లయసాధనం చేద్దామనుకున్నాను. బస్సులో ఒకళ్ళిద్దరి ముఖాలు కూడా అటువంటి భావాల్నే వ్యక్తపరుస్తున్నాయి.

ఆవిడ ఒక చేత్తో సీటు కమ్మీ పట్టుకుని బాలెన్సు నిలుపుకుని వెనక్కి తిరిగింది. ఆ మెట్లజుత్తుడు ఇకిలిస్తూ నిలబడ్డాడు.

ఆవిడ చూపులో ఏముందో చదవడం కష్టమైంది. ఆవిడ పెదాలమీద చిరునవ్వును మించినదేదో వుంది.

ఆవిడ ముఖంకేసి చూడటానికి. నాతోబాటు బస్సులోవున్న మగతనం సాహసించలేదని నమ్మకంగా నాకు తెలుసు.

పిడికిళ్ళు బిగుసుకున్న నాతోపాటు. కండక్టరుకూడా కదలబోయాడు.

ఆవిడ మెత్తగా నవ్వుతూ, ఆ కుర్రాడి బుజం పటుకుంది.

ఏ క్షణమైనా ఆ జులపాల పొగగొట్టం చెంప ఛళ్ళుమన్నచప్పుడు వినడానికి సిద్ధంగా వున్నాం అందరం.

ఆవిడ ఒకచేత్తో మెల్లిగా ఆ కుర్రాడి బుగ్గమీద రాసి, రెండు చేతుల్తో అతని బుజాలు,చేతులు తడుముతూ. 'బాబూ— బాగుందా నాయనా— స్పర్శ బాగా తగులుతోందా— సుఖంగా వుందా- చెప్పు బాబూ' అని ఇంకా ఏదో అంటోంది,

ఆ పొగగొట్టాం మెట్లజుత్తు బిత్తరపోయి, బిక్కచచ్చి శవాకారమైంది.

## ఉన్మత్తత

ప్రొట్ట
పట్టనంతగా
వెన్నెల్ని
తాగాయి
కళ్ళు.
చల్లగాలి
స్పర్శకు
సంవేదించింది

* * *

స్పృహ
వాళ్ళు.
అంతటితో చాలక
విరహిణిలా
ప్రతి అలికిడికీ
కలవరించి
పరవశించి పోతోంది
మనసు.

—బి. బి. జి. తిలక్

బస్సులో మాకు సర్వావస్థలు స్తంభించాయి. డ్రైవరుకూడా చలనంలేకుండా వుండిపోయాడు.

నిమిషం కదిలిన తర్వాత తెలివొచ్చిన మేము ఆవిడకేసి అభినందిస్తూ, గౌరవంగా చూసి- చుట్టూ చూసేసరికి- ఆ పొగ గొట్టాం మెట్ల జుత్తువాడెక్కడా కనిపించ లేదు.

ఆవిడ మటుకు మామూలుగా కమ్మీ పట్టుకుని నిలబడే వుంది.

డ్రైవరు ఖాండ్రించి ఉమ్మేసి బ్రేకు మీద కాలు తీశాడు.

నేను మటుకు తల వంచుకుని ఆవిడ పాదాలకేసి చూశాను.

